## టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి

### ఎమ్మెల్సీ మల్క కొమురయ్య

హైదరాబాద్, ఏప్రిల్ 7 (నమస్తే తెలంగాణ) : టీచర్ల సమస్యల పరిష్కారానికి పోరాడుతానని టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య అన్నారు. సోమవారం ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యారంగం ఉన్నతికి తన వంతుగా కృషిచేస్తానని భరోసా ఇచ్చారు. పీఆర్సీ, డీఏలు, పెండింగ్ బిల్లుల కోసం తాను పోరాడుతానని పేర్కొన్నారు. సీపీఎస్ రద్దు, గురుకుల, మాడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలు ఇప్పించేందుకు శాసనమండలిలో పోరాడుతానని స్పష్టంచేశారు. తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేశ్, ఇతర ముఖ్య నేతలు మల్క కొమురయ్యను అభినందించారు.



## వాహనాల తనిఖీ..13 వాహనాలు సీజ్

నవాబుపేట, ఏప్రిల్7: వాహనాలను జాగ్రత్తగా నడుపాలని, మీ కోసం కుటుంబం మొత్తం ఎదురు చూస్తుంటదని గుర్తుంచుకోవాలని నవాబుపేట ఎస్ఐ అరుణ్‌కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మైతాబ్‌ఖాన్ గూడ ఎక్స్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీని చేప ట్టారు. తాగి వాహనం నడిపితే జరిగే పరిణామాలపై వాహనాదారులకు అవగాహన కల్పిం చారు. తనిఖీల్లో 13 వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణాను ఆపాలంటూ వినతి

బొంరాస్‌పేట్, ఏప్రిల్ 7 : మండల వ్యాప్తంగా జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను అపా లంటూ తహసీల్దార్ పద్మావతికి ప్రజాసంఘాల నాయకులు వెంకటయ్య, బుస్స చంద్రయ్య, అబ్దుల్ వాహబ్, కె చంద్రయ్య వినతిపత్రం అందించారు. కాగ్నా వాగు నుంచి అక్రమ ఇసుక తరలింపును ఆపడంతోపాటు అందుకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం, అంబేద్కర్ సంఘం, ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ ప్రజాసంఘాల అధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. మండలంలో కొన్ని నెలలు గా ఇసుక అక్రమ రవాణా విచ్చలవిడిగా కొనసాగుతుందని ప్రజాసంఘాల నాయకులు ఆరో పించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేసి ఇసుక తరలింపునకు సహకరించిన బాధ్యులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముస్తాఫా, రత్నం,మల్లప్ప,బలప్ప,తుల్జానాయక్, నరేందర్, వెంకటయ్య, నర్సింహ పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PEST CONTROL**



★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-330722

**GOLD FINANCE**



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-329239

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916, స్పాట్ క్యాష్. NT-330718

**OLD AGE HOME**



★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329871

**TOURS & TRAVELS**



★మహాదేవ టూర్స్: కాశీ యాత్ర: 2 జూన్, 10 డేస్, Ac స్లీపర్ బస్ రూ. 20,000/-; రామేశ్వరం యాత్ర: 16 జూన్, 20 డేస్, 13 రో, Ac స్లీపర్ బస్ రూ. 18,500/- @ 9676637578. NT-329241

**PLOT FOR SALE**



★చౌటుప్పల్‌కి దగ్గరలో విజయవాడ హైవేకి ఆనుకుని ఉన్న DTCP అప్రూవ్డ్ వెంచర్‌లో గజం కే. 9 వేలు మాత్రమే. రోడ్లు, కరెంట్, డ్రైనేజ్, పార్కులు అన్నీ అభివృద్ధి చేసిన ఈ వెంచర్‌లో బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ఫోన్: 9948047653. NT-329226

★*గజం: 2,499/- రూ.కే విజయవాడ హైవే* నార్కట్‌పల్లి దగ్గర అద్భుతమైన ఫామ్‌ల్యాండ్ వెంచర్‌లో 1210 గజాల ప్లాట్లు కలవు. సంప్ర: 6300892319. NT-331081

★టూరిజం హబ్! యాదాద్రి జిల్లా, ఆలేరు, కొలనుపాకలో ప్రీమియం ఓపెన్ ప్లాట్స్ అతి తక్కువ ధరలకే కలవు. EMI Option కూడ కలదు. 9550909151. NT-331084

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-330671

★చేర్యాలలో ఒక ప్లాట్ 121 Sq.yds. కేవలం 2,42,000/- మాత్రమే. 2 ప్లాట్లు తీసుకోండి -ఒక బైకు ఉచితంగా పొందండి. ఫర్ సైట్ విజిట్ కాల్: 7702925337, 8919302962. NT-329242

**PLOT FOR SALE**

★Hyderabad Near 60 Sq.yards, 2 Lakhs, 2 BHK Independent 36 Lakhs & 60 Lakhs, EMI Monthly 10K, Farm Lands 60 Sq.yards 1.5 Lakhs. 8978181683. NT-336270

**HMDA PLOTS**

★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10, బండరావిరాల (తారామతిపేట్) 100 Ft. Road Facingలో Premium Villa Plots, స్పాట్ రిజి॥, బ్యాంక్ లోన్స్. 8464919899. NT-336402

**WANTED**



★HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883. NT-329224

★ప్రముఖ కంపెనీలో పని చేయుటకు "సేల్స్ మేనేజర్లు" మరియు "Accountants" (అకౌంటెంట్లు) కావలెను. Qualification: Degree / MBA, Salary: 20,000 + Incentives + Petrol Allowance. Contact: 8096403602. NT-330861

**CHANGE OF NAME**

★I, M.GIRI, S/o. M.Thirupathaiah, R/o. 3-6/8, Sri Sai Colony, Gowlidoddi, Serilingampally Mandal, RR Dist., Hyd-500 008. Changed My Name as "MANGAMPETA NARENDER, S/o. Mangampeta Thirupathaiah". NT-PB

**LOST**

★I, BALLA SARASWATHI, W/o. Balla Hema Shankar Lal, R/o. H.No. 5-4-1462, Plot No. 59, Phase-1, Sharada Nagar, Vanasthalipuram, Hayathnagar Mandal, R.R. Dist-500 070, T.S. I have Lost Original Sale Deed Document belongs to Smt. Peraka Rudrani, W/o. P.K.V. Subba Rao, Plot bearing No: 37 N/P, 111 Sq.Yd's, situated at Sahebnagar Kalan, Hayathnagar (M), RR (D), vide Doc.No. 6146/2001, Lost at Sub-Register Office. If found, please return it at Sub-Register Office, Vanasthalipuram, Hyderabad. Please Call: 7013302956. NT-336462

★I, SHAMANTHAKAMANI, W/o. Late VR Bala Chary. Lost of Document in the Name of VR Bala Chary, S/o. Rangaiah. Lost property document No: 2266/1996 at Twin City Market Complex, MJ Road, Abids, Hyd. If found, please Contact: 9849607270. NT-336269

★I, BANDA YADAMMA, W/o. Late Banda Prabhakar, R/o. H.No. 1-104, Buchireddy Colony, Shamshabad V&M, R.R. Dist., T.G. That I Lost My Original Memorandum of the Deposit of Tittle Deeds (Equitable Mortgage) Doc.No: 2068/2025, Dt: 28/03/2025, Regd. at SRO Shamshabad, Lost on: 04-04-2025 at while traveling from Rallaguda Siddulgutta Khaman to Reliance Mart, Shamshabad area. If any found, please: 7286047141. NT-000000

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205




రాంగ్ సైడ్‌లో వచ్చిన వాహనదారులకు చలాన్లు వేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

# రాంగ్ సైడ్ డ్రైవింగ్ మోత

### రోజుకు 2వేలకు పైగా కేసులు

సిటీబ్యూరో, ఏప్రిల్ 7 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో రాంగ్ రూట్ కేసులు వేల సంఖ్యను చేరుకుంటున్నాయి. గత నెల మూడవ తేదీనుంచి రాంగ్‌సైడ్ డ్రైవింగ్, నెంబర్ ప్లేట్ వయోలేషన్ విషయంలో జాయింట్ కమిషనర్ జోయల్‌డేవిస్ నేతృత్వంలో ట్రాఫిక్ విభాగమంతా సిటీలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తోంది. ఈ క్రమంలో కేవలం ఒక్క నెలలోనే దాదాపుగా 60వేల రాంగ్‌సైడ్ డ్రైవింగ్ కేసులు నమోదయ్యాయి. ఇక నెంబర్ ప్లేట్ వయోలేషన్‌కు సంబంధించి సుమారుగా పదివేల కేసులు నమోదయ్యాయి. అంటే రోజుకు 2వేల రాంగ్ సైడ్, మూడు వందల నెంబర్‌ప్లేట్ వయోలేషన్ కేసులు నమోదయ్యాయంటే సిటీలో ఎంతమంది ఉల్లంఘనులు ఉన్నారో అర్థం చేసుకోవచ్చని, తాము పట్టుకున్న కేసుల్లో ఇప్పటివరకు జరిమానాలు విధిస్తున్నామని, తర్వాత మళ్లీ మళ్లీ పట్టుబడితే తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. మరోవైపు మైనర్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్ విషయంలోనూ పోలీసుల ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతోంది. ఇదిలా ఉంటే గత నెల 12వ తేదీ నుంచి ఏప్రిల్ 6వ తేదీ వరకు కొన్నిరోజుల పాటు రోడ్డుపక్కన నిలిచి ఉన్న వాహనాలకు సంబంధించి 303 ఫిర్యాదులందాయని, వీటిలో 268 వాహనాలను తొలగించామని, ఈ డ్రైవ్ కూడా కొనసాగుతుందని, స్థానికులు ఎవరైనా ఇలాంటి రోజుల తరబడి వాహనాలు తమ తమ ప్రాంతాల్లో చూస్తే వాటి గురించిన వివరాలు తమకు తెలియచేయాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.



**కేసులిలా..!**

| రోజులు | రాంగ్ సైడ్ డ్రైవింగ్ | నెంబర్‌ప్లేట్‌వయోలేషన్ |
|---|---|---|
| మార్చి 6 | 2974 | 296 |
| మార్చి 9 | 1904 | 181 |
| మార్చి 10 | 2285 | 254 |
| మార్చి 18-మార్చి 24 | 17702 | 2471 |
| మార్చి 25- ఏప్రిల్ 1 | 18137 | 2953 |
| మార్చి 31-ఏప్రిల్ 6 | 13498 | 2514 |

# ఫ్రాంచైజ్‌ల కోసం వెతికి..మోసపోయి

### చాట్ జీపీటీ సహాయం తీసుకుని దరఖాస్తులు

### సైబర్ నేరగాళ్లకు చిక్కి మోసపోతున్న బాధితులు

సిటీబ్యూరో, ఏప్రిల్ 7 (నమస్తే తెలంగాణ): చాట్ జీపీటీ సహాయం తీసుకుని పేరున్న సంస్థ ఫ్రాంచైజ్ కోసం దరఖాస్తు చేసుకున్న ఒక మహిళను సైబర్‌నేరగాళ్లు నిండా ముంచేశారు. పేరున్న సంస్థల ఫ్రాంచైజ్‌ల కోసం ఇంటర్‌నెట్‌లో సర్చ్ చేసే వారిని సైబర్‌నేరగాళ్లు వల వేసి నిండా ముంచేస్తున్నారు. ఇటీవల జూడియో పేరుతో ఒక వ్యక్తిని రూ.47 లక్షలు మోసం చేసిన సైబర్‌నేరగాళ్లు తాజాగా డామీనోస్ ఫ్రాంచైజ్ ఇస్తామంటూ ఓ మహిళను నమ్మించి రూ.17 లక్షలు ముంచేశారు. ఇలా సైబర్‌నేరగాళ్లు పేరున్న సంస్థల పేరుతో వెబ్‌సైట్లను తయారు చేస్తూ అమాయకులను బురిడీ కొట్టిస్తున్నారు. ఏదీ అసలు.. ఏదీ నకిలీ అని గుర్తుపట్టలేని విధంగా ఆయా సంస్థల పేర్లతో నకిలీలు వెబ్‌సైట్లు తయారు చేస్తున్నారు. వ్యాపారం చేద్దామనే ఉద్దేశంతో మొత్తం ఇంటర్‌నెట్‌లోనే శోధన చేసి వెనుకా ముందు ఆలోచించకుండా డబ్బులు చెల్లిస్తూ చాల మంది లక్షల రూపాయలు పోగొట్టుకుంటున్నారు.

### చాట్‌జీపీటీతో దరఖాస్తు!

దాతునగర్‌కు చెందిన బాధితురాలైన గృహిణి బీటెక్ వరకు చదివింది. ఆమె డామీనోస్ పుడ్ ఫ్రాంచైజ్ ప్రారంభించాలని భావించింది, జుబ్లియెంట్- పుడ్ వర్కర్స్.కామ్ అనే వెబ్‌సైట్‌లో పరిశీలించింది. ఆ వెబ్‌సైట్‌కు దరఖాస్తు పంపించేందుకు చాట్‌జీపీటీ సహాయం తీసుకుంది. చాట్‌జీపీటీలో డామీనోస్ పుడ్ ఫ్రాంచైజ్ కోసం దరఖాస్తు చేయాలని వివరాలు తీసుకొని అందులోని అంశాలతో జుబ్లీయెంట్- పుడ్ వర్కర్స్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో ఫిబ్రవరిలో దరఖాస్తు చేశారు. కొన్ని రోజుల తర్వాత జుబ్లియెంట్ పుడ్ వర్కర్స్ కంపెనీ నుంచి కస్టమర్ రిలేషన్ హెడ్‌ని మాట్లాడుతున్నాను, నా పేరు విభోర్‌గుప్త అంటూ బాధితురాలితో మాట్లాడారు. మీ వివరాలతో ఇన్ఫో డామినోస్‌పార్టనర్ ఇండియా. కామ్‌కు మెయిల్ చేయాలని సూచిస్తూ మీరు దరఖాస్తు ఫీజు చెల్లించాలంటూ సూచించారు. తర్వాత 10 రోజులకు ఫోన్ చేసి మీరు అప్లికేషన్ ఫ్రాంచైజ్ ఫీజ్‌కు రూ.2,65,500 చెల్లించాలంటూ డబ్బులు వసూలు చేశారు. తర్వాత గవర్నమెంట్ నుంచి ఎన్ఓసీ, ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ ఫీజులంటూ మొత్తం రూ.17.95 లక్షలు వసూలు చేశారు. మేం హైదరాబాద్‌కు వచ్చి సైట్ విజిట్ చేస్తామని చెప్పిన సైబర్‌నేరగాళ్లు ఆ తర్వాత సెల్‌ఫోన్ స్విచాఫ్ చేశారు. దీంతో ఇదంతా మోసమని గుర్తించిన బాధితురాలు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చచేసుకొని దర్యాప్తు చేపట్టారు.

### ఇటీవల జుడియో ఫ్రాంచైజ్ పేరుతో..

గత నెలలో మన్నెగూడకు చెందిన వృత్తిరీత్యా వైద్యుడైన బాధితుడు జుడియో ఫ్రాంచైజ్ తీసుకోవడానికి ఆన్‌లైన్‌లో ప్రయత్నించాడు. జుడియో పేరుతో ఉన్న ఒక వెబ్‌సైట్‌లోకి వెళ్లి వాటెండ్ ఫ్రాంచైజ్‌లో ఉన్న గూగుల్ ఫామ్‌ను నింపి వివరాలన్ని పంపించాడు. దీంతో అక్కడి నుంచి పంపించాడు. రెండు మూడు రోజుల్లో మీరు ఫ్రాంచైజ్ తీసుకోవడానికి ఇష్టం చూపుతున్నందుకు ధన్యవాదాలు, మా ప్రతినిధి మీతో మాట్లాడుతాడని మేసేజ్ వచ్చింది. అన్నట్లుగానే తర్వాత ప్రకాష్ అనే పేరుతో తాను ఫ్రాంచైజ్ డెవెలప్‌మెంట్ మేనేజర్‌నని ఫోన్ చేశాడు. మీకు ఫ్రాంచైజ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, మీరు మొదట రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలని కొంత, తరువాత లైసెన్స్ ఫీజ్, సెక్యూరిటీ డిపాజిట్, ఎన్ఓసీ, అగ్రిమెంట్ ఫీజ్ అంటూ రూ.4773500 చెల్లించాడు. ఇంకా డబ్బు చెల్లించాలని అడుగుతుండడంతో తాను నేరుగా వచ్చి హెడ్ ఆఫీస్‌లో కలుస్తానంటూ కోరాడు. ముంబాయిలో హెడ్ ఆఫీస్ ఉందంటూ తప్పుడు చిరునామాలు చెప్పి, సెల్‌ఫోన్‌ను స్విచాఫ్ చేశారు. ఇదంతా మోసమని గుర్తించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## మల్కాజిగిరిలోని అనుకృష్ణ హాస్పిటల్ సీజ్

### రూ.5లక్షల జరిమాన




అనుకృష్ణ హాస్పిటల్‌ను సీజ్ చేసి జరిమానా విధిస్తున్న డాక్టర్ ఉమాగౌరి

మల్కాజిగిరి, ఏప్రిల్ 7 : మల్కాజిగిరిలోని అనుకృష్ణ దవాఖానను సోమవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.సి ఉమాగౌరి సీజ్ చేశారు. నూతన సర్టిఫికెట్ పొందకుండానే పాత సర్టిఫికెట్ ఆధారంగా సేవలు కొనసాగిస్తున్నారని, తరీఫ్ జాబితా ప్రదర్శించకపోవడం, ప్రజలకు అవసరమైన ధరల జాబితాను బహిరంగంగా ప్రదర్శించకపోవడం ద్వారా పారదర్శకతకు భంగం కలిగించే విధంగా కొనసాగిస్తున్నందుకు హాస్పిటల్ సీజ్ చేయడం జరిగిందని చెప్పారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా.సి ఉమా గౌరి, రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారుల సమక్షంలో హాస్పిటల్‌లో జరుగుతున్న ఉల్లంఘనల ఆధారంగా జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు తక్షణ చర్యలు తీసుకుని దవాఖానకు రూ.5 లక్షల జరిమాన విధించి 60 రోజులు తాత్కాలికంగా రద్దు చేస్తూ యాజమాన్యంపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

## అంబర్ పేటలో దారి దోపిడీ దొంగల అరెస్ట్



అంబర్ పేట పోలీస్ స్టేషన్ లో వివరాలు వెల్లడిస్తున్న డీఐ పి.మల్లేశ్వరి

గోల్నాక, ఏప్రిల్ 7: కత్తితో బెదిరిస్తూ దారి దోపిడీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అంబర్ పేట పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించారు. సోమవారం అంబర్ పేట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ పి.మల్లేశ్వరి తెలిపిన వివరాల ప్రకారం... గోల్నాక లాల్ బాగ్ చెందిన అభిషేక్ యాదవ్ (20), షేక్ హుస్సేన్(22), మాసాంబిషా(20) స్నేహితులు. ముగ్గురు కలిసి ఒకే రూంలో ఉంటూ కేటరింగ్ పనిచేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. కాగా సోమవారం తెల్లవారు జామున మూడు గంటల సమయంలో పని ముగించుకొని తమ ఇంటికి వస్తుండగా లాల్ బాగ్ వద్ద ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు వీరిని అడ్డగించి వారిని కత్తితో బెదిరించి రూ.7వేల లాక్కుని పారిపోయారు. స్థానికుల సాయంతో వారిని వెంబడించంగా అందులో ఒక వ్యక్తి అభిషేక్ పై కత్తితో దాడి చేశాడు. దీంతో అభిషేక్ కుడి చేతికి స్వల్ప గాయమైయింది. దీంతో బాధితులు అంబర్ పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించి దారి దోపిడీకి పాల్పడ్డ నిందితులు గోల్నాక లాల్ బాగ్ మజీదు ప్రాంతానికి చెందిన మహ్మద్ ఖాజా (21), యూసుఫ్ (20), సయ్యద్ అమీర్(21) గా గుర్తించారు. వీరిని అదుపులోకి తీసుకొని సోమవారం రిమాండ్ కు తరలించారు. ఈ కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రెండు బైకులు ఢీ ఓ వ్యక్తి మృతి

ధారూరు, ఏప్రిల్ 7: ఎదురెదురుగా వస్తు న్న రెండు బైకులు ఢీకొనడంతో ఒకరు మృతి చెందిన సంఘటన ధారూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. సోమవారం ధారూరు ఎస్ఐ అనిత తెలిపిన వివరాలు ఇలా ఉన్నా యి. ధారూరు మండల పరిధిలోని ఎబ్బనూరు చెరువు సమీపంలో మండల పరిధిలోని రుద్రా రం గ్రామానికి చెందిన కంది శ్రీనివాస్ (39) పని నిమిత్తం వికారాబాద్‌కు బైక్ పై వెళుతుండగా ఎబ్బనూరు చెరువు సమీపంలో ఎదురుగా వస్తున్న ధారూరు మండలం గట్టేపల్లి గ్రామానికి చెందిన చింతకుంట నరసింహులు అనే వ్యక్తి స్పెండర్ బైక్ పై అతివేగంగా వచ్చి ఢీ కొట్టడంతో కంది శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ సూచన మేరకు మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్ లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలిస్తుండగా రాత్రి 10;00ల సమయంలో మతి చెందాడు. కేసు నమోదు చేయ చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిత తెలిపారు.

## గుర్తుతెలియని మహిళ మృతి

వికారాబాద్, ఏప్రిల్ 7 : వికారాబాద్ జిల్లా కేంద్రంలో మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒక గుర్తు తెలియని మహిళ వికారాబాద్ మున్సిపల్ కా ర్యాలయం సమీపంలో చనిపోయి ఉందని స్థానికులు తెలిపారు. సమాచారం మేరకు వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గుర్తు తెలియని మహిళకు ఎడమ చెయ్యి లేదు.. ఆ మహిళ గురించి ఏమైనా సమాచారం తెలిస్తే వికారాబాద్ పోలీస్ స్టేషన్ సీఐ ఈ ఫోన్ 8712670030, 8712670031లకు సమాచారం తెలుపాలని పేర్కొన్నారు.



బైక్ మంటలు ఆర్పుతున్న పోలీసులు

## జగద్గిరిగుట్టలో ద్విచక్రవాహనం దగ్ధం

జగదిరిగుట్ట ఏప్రిల్ 7: వేసవి నేపథ్యంలో ద్విచక్ర వాహనం దగ్ధమైన సంఘటన జగద్గిరిగుట్ట లో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట సోమయ్యనగర్‌లో నివసించే సంతోష్ బైక్ మెకానిక్ గా పనిచేస్తున్నాడు. అవుట్ పోస్ట్ చౌరస్తాలోని బైక్ సామగ్రి దుకాణం వద్దకు ఆదివారం మధ్యాహ్నం వెళ్లాడు. సామాన్లు తీసుకుని తిరిగి వెళ్లే క్రమంలో బైక్ స్టార్ట్ చేశాడు. దీంతో నిప్పురవ్వలు ఎగిసిపడి ద్విచక్ర వాహనానికి మంటలు అంటుకున్నాయి. అతను బైకు పడవేసి పక్కకు జరగా ద్విచక్ర వాహనం పూర్తిగా కాలిపోయింది. శ్రీరామనవమి బందోబస్తులో ఉన్న పోలీసులు,స్థానికులు నీరు పోసి మంటలు ఆర్పి వేశారు. సంఘటనలు ఎవరికి గాయాలు కాలేదు.

## బావను చంపిన బావమరిది అరెస్ట్

మెహిదీపట్నం, ఏప్రిల్ 7: క్షణికావేశంలో బావను చంపిన బావమరిదిని గోల్కొండ పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. గోల్కొండ నయాఖిలాలో నివసించే సమీర్ (19) ఆదివారం ఉదయం తన బావ ముఖిత్ ని చంపి పారిపోయాడు. సోమవారం టోలిచౌకి ప్రాంతంలో సమీర్‌ను పోలీసులు పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి విచారించగా చోరీ చేసిన ద్విచక్ర వాహనం డబ్బుల విషయంలో జరిగిన గొడవలో కోపంలో తన బావను చంపానని పోలీసులకు చెప్పాడు. సమీర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## వంటింట్లో గ్యాస్ లీకై వ్యక్తి మృతి

వెంగళరావునగర్, ఏప్రిల్ 7 : భార్య పుట్టింటికి వెళ్లడంతో వంటింట్లో వంట చేయబోయి ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై మంటలు అంటుకుని ఓ వ్యక్తి కాలిన గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. బ్రహ్మశంకర్‌నగర్‌లో నివాసం ఉండే అశోక్ (40) దినసరి కూలీగా పనిచేస్తున్నాడు. భార్య అనురాధ పనిమీద తన పుట్టింటికి వెళ్లింది. గత నెల 31వ తేదీన వంటింట్లో అశోక్ వంట చేసేందుకు వెళ్లగా అప్పటికే ప్రమాదవశాత్తు గ్యాస్ లీకైంది. ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో అశోక్ మంటల్లో చిక్కుకొని తీవ్రగాయాలు కావడంతో చికిత్స నమిత్తం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ అశోక్ సోమవారం మృతి చెందాడు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్

### నలుగురు సభ్యుల ముఠా అరెస్ట్

బేగంపేట్ ఏప్రిల్ 7: సన్ రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్ల మధ్య జరిగిన ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌కు ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను సోమవారం సికింద్రాబాద్ సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్, మహంకాళి పోలీసులు సంయుక్తంగా బెట్టింగ్‌కు పాల్పతున్న నిర్వాహకులను అరెస్ట్ చేశారు. బెట్టింగ్ రాయుళ్ల వద్ద నుంచి రూ.92,120 నగదు, నాలుగు ఖరీదైన సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. మహంకాళి ఇన్‌స్పెక్టర్ పరశురాం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన సందీప్(30) ఎలక్ట్రికల్ వ్యాపారి సికింద్రాబాద్ లాలాగూడలో ఉంటూ న్యూఢిల్లీలోని ఆడెంతో కలిసి క్రికెట్ బుకీని నిర్వహిస్తున్నాడు, మరో ముగ్గురు గోషా మహల్ చెందిన సదానంద్ అభిషేక్ కుమార్ ప్రైవేట్ ఉద్యోగి (31), మంగళ హార్ట్ కు చెందిన పద్మవర్ యశ్వంత్ (32) కార్ మెకానిక్, మంగళహార్ట్‌కు చెందిన మరో వ్యక్తి గంగారాం(32) రియల్ ఎస్టేట్ వ్యాపారి వీరంత కలిసి ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే పోలీసులు ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్న రాణిగంజ్ పాన్ బజార్ వారి సెంటర్ పై దాడి చేశారు. వీరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఢిల్లీ కేంద్రంగా ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ సాగిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆయాపై హెడ్‌మాస్టర్ వేధింపులు.. పోలీసులకు ఫిర్యాదు

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 7: తనను వేధించడంతో పాటు అసభ్యపదజాలంతో దూషించాడని ఓ ప్రభుత్వ పాఠశాల హెడ్ మాస్టర్ పై అదే పాఠశాలలో ఆయాగా విధులు నిర్వహిస్తున్న ఓ మహిళ ఫిర్యాదు చేయడంతో రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయదుర్గంలోని మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మహిళ (30) ఆయాగా విధులు నిర్వహిస్తుంది. ఇదే పాఠశాల ఆవరణలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్ మాస్టర్ ఎస్ కే. తాజు బాబు తనను వేధింపులకు గురి చేయడంతో పాటు అసభ్య పదజాలంతో దూషించాడని ఆయా మార్చి 28వ తేదీన రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేసింది.రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## మ్యాట్రిమోనియల్ సైట్స్ వేదికగా మోసం

బంజారాహిల్స్, ఏప్రిల్ 7: పదేళ్లుగా పెళ్లిళ్ల పేరుతో మ్యాట్రిమోనియల్ సైట్స్ వేదికగా యువతులకు వలవేసి డబ్బులు దండుకుని జైలు పాలైన ఘరానా మోసగాడి లీలలు మరిన్ని వెలుగులోకి వచ్చాయి. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ఒక వైద్యురాలికి షాదీ డాట్ కామ్‌లో పరిచయమై రూ .10.84 లక్షలు దండుకున్న ఘటనలో అరెస్ట్ అయిన రాజమండ్రికి చెందిన జోగాడ వంశీకృష్ణ అలియాస్ హర్ష చెరుకూరి (33)ను ఐదు రోజుల కస్టడీకి తీసుకుని విచారించారు. మరిన్ని విషయాలు బయటకు వచ్చాయి. యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఫొటోను తన ప్రొఫైల్ పిక్చర్ గా పెట్టుకుని అనేకమంది యువతులను బురిడీ కొట్టించినట్లు తేలింది. వంశీకృష్ణ గతంలో కాకినాడలో చదువుకున్న సమయంలో అదే కాలేజీలో సీనియర్ గా ఉన్న గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌తో పరిచయం ఉండడంతో అతడి ఫొటోను సోషల్ మీడియాలో వాడుకుని మొత్తం 26 మంది యువతులను మోసగించినట్లు విచారణలో తేలింది. 2016 నుంచి సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉన్న వంశీ కృష్ణ గత కొన్నేళ్లుగా షాదీడాట్ కామ్‌లోకి వచ్చి మోసాలు ప్రారంభించాడు అని గుర్తించాడు. యువతుల వద్ద నుంచి వివిధ కారణాలతో డబ్బులు వసూలు చేయడం.. వచ్చిన డబ్బులతో బెంగళూరులో గుర్రపు పందాలు.. గోవాలో క్యాసినోలో విచ్చలవిడిగా ఖర్చు చేసినట్లు తేలింది. తన మోసాల కోసం ప్రత్యేకంగా మూడు సిమ్ కార్డులు స్నేహితుల పేర్లతో తీసుకున్నాడని గుర్తించిన పోలీసులు మరింత లోతుగా విచారణకు సిద్ధం అవుతున్నారు.